రైతులను ఇబ్బంది పెట్టొద్దు

● అదనపు కలెక్టర్ రాంబాబు

చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

చిలుకూరు, నవంబర్ 22: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ధృవకుమార్, ఆర్ఐ మంత్రిప్రగడ సీతయ్య, ఏఓ శ్రీధర్, ఏఈఓ శిరీష, సీసీ స్వరూప పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

● సీడీపీఓ వెంకటలక్ష్మి

చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ వెంకటలక్ష్మి

పాలకవీడు, నవంబర్ 22: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, సిబ్బంది జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండల పరిధిలోని చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజులత మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలి

గరిడేపల్లి: అబ్బిరెడ్డి గూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్

మేళ్లచెర్వు, నవంబర్ 22: సూర్యాపేటలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1వ తేదీల్లో జరగనున్న సీపీఎం జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎల్లయ్య, జానీ పాషా పాల్గొన్నారు.

గరిడేపల్లి: సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నిమ్మల మౌనిక, కిరణ్, ఆదిలక్ష్మి, స్వాతి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం: సీపీఎం మహాసభలకు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో నడిగూడెంలో ప్రచారం చేపట్టారు. సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, లతీఫ్‌బాబు, బి.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దోసపహాడ్ గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కొండేటి రాములు, గోగుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అన్నారం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంలో సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, సామా వెంకటరెడ్డి, తొట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై రాంబాబు

● ఎస్సై రాంబాబు

చిలుకూరు, నవంబర్ 22: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సురభి రాంబాబు అన్నారు. మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై శుక్రవారం మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెచ్ఎం లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిత జూనియర్ కళాశాలలో..

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెర సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. చిలుకూరు పరిధిలోని కవిత జూనియర్ కళాశాలలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. కరస్పాండెంట్ మాదాల శ్రీధర్, ప్రిన్సిపాల్ రఘు, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, చేపూరి కొండలు, రాష్ట్ర కమిటీ సభ్యులు యడవెల్లి శ్రీకాంత్, అనంతుల రాము, కడారు రాము, జక్కుల సందీప్, లింగరాజు, బూర సైదులు, వీరయ్య, భరత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట అర్బన్, నవంబర్ 22: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్-2ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం పదో తరగతి బీ సెక్షన్‌కు వెళ్లి విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను పరిశీలించి చూచిరాత బాగుందని మెచ్చుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. ఇంగ్లీష్ టీచర్ రమేష్‌ను అడిగి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. జరగబోయే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులకు ప్రతి వాచకంలో 70 శాతం మార్కులు రావాలని, ఆ విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనశాలను సందర్శించి వంటలను, సాక్ వివరాల రిజిస్టర్‌ను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యుత్ సమస్యను గుర్తించి ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీని కారణాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ మీటర్‌ను తక్షణమే మార్చాలని విద్యుత్‌శాఖ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. పాఠశాలలో ఉన్న టాయిలెట్స్‌ను పరిశీలించి అదనంగా టాయిలెట్స్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదన మేరకు టాయిలెట్స్ మొదలు పెట్టకపోవడంతో డీఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోదాడ పెద్ద చెరువుపై నివేదిక ఇవ్వాలి

సూర్యాపేట: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కోదాడ పెద్ద చెరువుకు సంబంధించిన భూమిని సర్వే చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి సమీక్ష నిర్వహించారు. సర్వేను వేగంగా పూర్తి చేయాలని, అదనపు కలెక్టర్ రాంబాబు, కోదాడ ఆర్డీవోలు పరిశీలించాలని ఆదేశించారు. సమీక్షలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, ఏఓ సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసరాజు , ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేపు కార్తిక వన సమారాధన

సమావేశంలో మాట్లాడుతున్న సేవా సమితి సభ్యులు

సూర్యాపేట, నవంబర్ 22 (ఆత్మకూర్.ఎస్):ఆత్మకూర్.ఎస్ మండలం పాత సూర్యాపేట స్టేజీ వద్ద గల శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో ఈ నెల 24న కార్తిక వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ సంతోషి రూపాదేవి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం ఉద్యానవన క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 21 ఏళ్లుగా సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సంతోషి రూపాదేవి సేవా సమితి సహకారంతో కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, పార్థివ లింగాభిషేకం, గంగానది దీపోత్సవం, కాశీ నుంచి తెచ్చిన 108 శివ లింగాలతో మహాన్యాస రుద్రాభిషేకం, తులసి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సోమ శ్రీశైలం, బెలిదె అశోక్, కొత్త మల్లికార్జున్, యమ వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి లింగారెడ్డి, దేవరశెట్టి సోమయ్య, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మండ్లపల్లి మనోహర్, బజ్జూరి శ్రీనివాస్, బ్రాహ్మండ్లపల్ల శివప్రసాద్, చింత వెంకన్న, జగదీశ్వరి, కనకరత్నం, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

లద్దె పురుగుల నివారణపై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

పెన్‌పహాడ్, నవంబర్ 22: గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దూపాడ్ గ్రామంలో పర్యటించారు. నవీన్ అనే రైతుకు చెందిన బంతి తోటలో లద్దె పురుగులకు విషపు ఎరలపై ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఒక కిలో బెల్లం పానకం, ఒక లీటరు మోనోక్రోటోపాస్, ఐదు కిలోల తవుడు కలిపి ఉండలుగా చేసి పొలంలో అక్కడక్కడా ఉంచారు. లద్దె పురుగులు ఆ ఉండలను తినడం వలన చనిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో రైతులు నవీన్, కోటయ్య, లక్ష్మి, నర్సయ్య, ఇమ్ల, విద్యార్థినులు సీహెచ్.ఐశ్వర్య, కె.అక్షయ, ఎం.అక్షిత, వి.అమూల్య, ఎల్.భావన, కె.భవాని, కె.భవ్య, పి.దీక్షిత, కె.దీప్తిప్రియ పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

● సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్, నవంబర్ 22: దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 3న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెన్‌పహాడ్, సీతారాంపురం, అనంతారం, లింగాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు అప్పులు తెచ్చి విద్యార్థులకు భోజనాలు వండి పెడుతుంటే, ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన బిల్లులను నెలలు గడుస్తున్నా మంజూరు చేయడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు నీలకంఠం సరస్వతి, జూకూరి భద్రమ్మ, షేక్ అమ్మని, మానస, దాసరి కోటయ్య, సన్నాయిల స్వాతి, సరిత, మలి యావతి, ఆదెమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

లయోలా పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

సూర్యాపేట రూరల్, నవంబర్ 22: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ అన్నారు. పట్టణ పరిధి గాంధీనగర్ సమీపంలోని లయోలా పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లూయిస్ దాస్, ప్రిన్సిపాల్ సునీల్, ఉపాధ్యాయులు రమణ, మన్మోహన్, ఉపేందర్, శ్రీను, లక్ష్మణ్, సుధీర్, ప్రవీణ్, జ్యోతి, అరుణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నృసింహుని హుండీ ఆదాయం లెక్కింపు

మఠంపల్లి, నవంబర్ 22: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించినట్లు దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తెలిపారు. దేవాదాయశాఖ మిర్యాలగూడ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి.ఏడుకొండలు పర్యవేక్షణలో హుండీ ఆదాయం లెక్కించగా, 5 నెలలకు గాను ప్రధాన హుండీ ద్వారా రూ. 12,99,226, అన్నదానం హుండీ ద్వారా రూ.94,110 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

తలనీలాల వేలం..

మట్టపల్లి లక్ష్మీనరసింహుని క్షేత్రంలో నిల్వ చేసిన తలనీలాల సేకరణకు వేలం నిర్వహించారు. 17 మంది పాటదారులు వేలంలో పాల్గొనగా బొజ్జా ఏడుకొండలు అనే వ్యక్తి 1 కేజీకి రూ.5,500 చొప్పున కైవసం చేసుకున్నట్లు ధర్మకర్తలు, ఈఓ తెలిపారు.

ప్రత్యేకాధికారిణి విధుల నుంచి తొలగింపు

సూర్యాపేట, నవంబర్ 22: మోతెలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారిణి ధనలక్ష్మి బియ్యం పక్కదారి పట్టించి విక్రయిస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైనందున క్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, సమగ్ర శిక్ష చైర్మన్ అనుమతితో ధనలక్ష్మిని విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించారు.

రెండు రోజుల పాటు ఓటు నమోదు కార్యక్రమం

నాగారం, నవంబర్ 22: ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు తాసీల్దార్ బ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్ఓలు అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ఓటర్లుగా నమోదు కాని వారు ఎవరైనా ఉంటే నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి నిధులు మంజూరు

హుజూర్‌నగర్, నవంబర్ 22: హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించారు. ఆసుపత్రిలో ఓపీ బ్లాక్ నిర్మాణం, పార్కింగ్ షెడ్, దోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 3.60 కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అర్వపల్లి, నవంబర్ 22: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బాలకృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగులపల్లి గ్రామానికి చెందిన గైగుల్ల వీరభద్రయ్య (55) గురువారం రాత్రి టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంపై సూర్యాపేట వైపు వెళ్తుండగా సీతారాంపురం గ్రామానికి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ

కోదాడ రూరల్, నవంబర్ 22: కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో టీసీఎస్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి ఐటీ క్విజ్ -2024లో కోదాడ పట్టణ పరిధి కొమరబండలోని తేజ విద్యాలయ విద్యార్థి సృజన్ గుప్త (9వ తరగతి) పాల్గొని ప్రతిభ కనబరిచి ఐదో స్థానం సాధించాడు. విజేతలతో పాటు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కర్ణాటక సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి ప్రియాంక ఖర్గే చేతుల మీదుగా ట్రోఫీ, రూ.10 వేల నగదు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సృజన్ గుప్తను పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం శుక్రవారం అభినందించారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కోదాడ రూరల్, నవంబర్ 22: అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న పశువులను రూరల్ పోలీసులు మండల పరిధిలోని నల్లబండగూడెం శివారులో శుక్రవారం పట్టుకున్నారు. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని పాయకరావుపేటకు చెందిన కట్టమూరి కార్తీక్ ఓ వాహనంలో 15 దూడలను హైదరాబాద్‌కు తరలిస్తుండగా రూరల్ పోలీసులు పట్టుకున్నారు. వాటిని కట్టంగూరు గోశాలకు తరలించి నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలి

● భారతీయ వేరుశనగ పరిశోధన సంచాలయం డైరెక్టర్ ఎస్‌కే బేరా

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

మోతె, నవంబర్ 22: మండలంలోని రావిపహాడ్ రైతు వేదికలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, గుజరాత్‌లోని భారతీయ వేరుశనగ పరిశోధన సంచాలయం సహకారంతో వేరుశనగ సాగులో అధిక దిగుబడి సాధించడానికి చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేరుశనగ పరిశోధన సంచాలయం డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కే బేరా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడానికి యాంత్రీకరణ వ్యవసాయం చేయాలని సూచించారు. అనంతరం వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ రాంరెడ్డి నూతన వంగడాలు, సాంకేతికతపై రైతులకు వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శంకర్ చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం శాస్త్రవేత్తల బృందం వేరుశనగ పంటలను పరిశీలించి యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో గడ్డిపలి కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేశ్, ఎ. కిరణ్, రైతులు పి.మల్లారావు, కె.మల్సూర్, పి. వీరయ్య, డి.నగేశ్ పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగానికి ఎస్‌బీఐ ప్రోత్సాహం

ఎస్‌బీఐ అందించిన రుణంతో కొనుగోలు చేసిన డ్రోన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 22: సూర్యాపేట జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో తీసుకొస్తున్న పథకాలకు విశేష స్పందన లభిస్తోందని ఎస్‌బీఐ సూర్యాపేట ప్రాంతీయ మేనేజర్ వై.ఉదయభాస్కర్ అన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ఎస్‌బీఐ సూర్యాపేట శాఖలో ఎస్.మహేందర్ అనే వ్యక్తికి శుక్రవారం డ్రోన్ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. డ్రోన్‌ల వినియోగం వ్యవసాయంలో సాంకేతిక మార్పులకు దారి తీస్తుందన్నారు. ఇది సమయాన్ని ఆదా చేయడంతో పాటు రైతులకు సులభతరంగా పనిచేసే అవకాశం కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఈ సాంకేతికతను అందించడంలో ఎస్‌బీఐ తోడ్పాటు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏడీబీ బ్రాంచి మేనేజర్ జె.స్వాతి, రాజేశ్వరి, అగ్రి ఫీల్డ్ ఆఫీసర్ ఖాజా భాయ్, ఆర్ఎంఓ అనిల్ పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయంలో శాంతి కల్యాణం

శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేట రూరల్, నవంబర్ 22: కార్తీక మాసం సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం శాంతి కల్యాణం నిర్వహించారు. తొలుత ఉదయం స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ జరిపారు. అనంతరం శ్రీలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను అలంకరించి మరిగంటి వరదాచార్యులు ఆధ్వర్యంలో శాంతి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు ముడుంబై రఘువరన్, ఆయల కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి, స్వరూప, గడ్డం వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, సైదులు, ఎర్రమ్మ, సారిక, రంగమణి, విజయలక్ష్మి, సంధ్య, పద్మ, జయమ్మ, అహల్య, సువర్ణ, శ్రీదేవి, బిక్షం, మల్లీశ్వరి, జానకమ్మ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష తులసి పూజ

హుజూర్‌నగర్: పట్టణంలోని శ్రీ పార్వతి భీమలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పార్వతి అమ్మవారికి లక్ష నామాలతో తులసి పూజ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లికి చేరిన హిందూ చైతన్య రథయాత్ర

రథయాత్రకు స్వాగతం పలుకుతున్న మహిళా భక్తులు

గరిడేపల్లి, నవంబర్ 22: హిందువుల ఐక్యత కోసం తెలంగాణ ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో హిందూ చైతన్య రథయాత్ర చేపడుతున్నట్లు సమితి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బంటు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రథయాత్ర గరిడేపల్లికి చేరుకున్న సందర్భంగా భక్తులు ఘన స్వాగతం పలికారు. గడ్డిపల్లి, ఎర్రకుంట, రాఘవాపురం, మర్రికుంట, పొనుగోడు, గరిడేపల్లి గ్రామాల్లో భక్తులు భజనలు చేస్తూ మంగళ హారతి పట్టారు. శ్రీ బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి రథయాత్ర ప్రారంభమైందని, 23న నేరేడుచర్లలో యాత్ర ముగుస్తుందని శ్రీనివాస్ తెలిపారు.

గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలివ్వాలి

పేదల గుడిసెల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు

● సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకురాలు రేణుక

సూర్యాపేట టౌన్, నవంబర్ 22: పట్టణంలోని కుడకుడ శివారులో సర్వే నంబర్ 126లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. ఇటీవల చివ్వెంల తాసీల్దార్ నిరుపేదలను గుడిసెలు ఖాళీ చేయాలని హెచ్చరించారని ఆరోపిస్తూ శుక్రవారం గుడిస